క్లుప్తంగా

డీఎస్పీ రామకృష్ణ బదిలీ



రామచంద్రపురం: రామచంద్రపురం డీఎస్పీగా విధులు నిర్వహించిన బి.రామకృష్ణ రాజమండ్రి స్పెషల్ బ్రాంచి డీఎస్పీగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన ఎన్నికల బదిలీల్లో భాగంగా ఈ ఏడాది ఫిబ్రవరి 11న రామచంద్రపురం వచ్చారు. కాగా రామచంద్రపురం డీఎస్పీగా ఇంకా ఎవ్వరికి పోస్టింగ్‌ను ఇవ్వలేదు.

గొల్లపాలెం ఏఈఓగా శ్రీనివాసవర్మ



కాజులూరు: గొల్లపాలెం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)గా పెమ్మడి వెంకటశ్రీనివాస వర్మ నియమితులయ్యారు. కరప మండలం గురజనాపల్లి వ్యవసాయ సహాయకుడు (వీఏఏ)గా పని చేసిన శ్రీనివాసవర్మ పదోన్నతిపై కాజులూరు మండలానికి బదిలీపై వచ్చినట్టు ఏఓ వి.అశోక్ తెలిపారు. శుక్రవారం శ్రీనివాసవర్మ బాధ్యతలు స్వీకరించారు.

డ్రాయింగ్ పోటీల విజేతలు వీరే

రామచంద్రపురం: ప్రముఖ మహిళా శాస్త్రవేత, మేడం క్యూరి జన్మదినోత్సవ సందర్భంగా రేవతి సైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ డ్రాయింగ్ పోటీల ఫలితాలను ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ సి.కవిత, అధ్యక్షుడు కె.శ్రీకృష్ణసాయి శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో విడుదల చేశారు. 'మేడం క్యూరి, సైన్స్‌లో ఆమె కృషి' అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. డ్రాయింగ్ పోటీలలో ప్రథమ స్థానాన్ని కాట్రేనికోన పి.లక్ష్మీవాడ జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఏవీ కావ్య ప్రవల్లిక కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానాన్ని సామర్లకోట ఆర్‌ఎల్ అండ్ సైన్స్ కాలేజీ విద్యార్థి వి.ఆదిత్య, తృతీయ స్థానం నూజివీడు ట్రిబుల్ ఐటీ కళాశాల విద్యార్థి వి.అనూష కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో సుమారు 150 మంది విద్యార్థులు 8వ తరగతి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకూ పాల్గొన్నారని, విజేతలుకు నగదు బహుమతితో పాటు, పుస్తకాలు, ప్రశంసా పత్రాలు కూడా త్వరలో అందజేస్తామని వారు తెలిపారు.

20న మాలల కార్తిక వన సమారాధన



ద్రాక్షారామ మార్కెట్ యార్డులో కరపత్రం ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రామచంద్రపురం రూరల్: ఈ నెల 20వ తేదీన నియోజకవర్గ మాలల కార్తిక వనసమారాధన నిర్వహిస్తున్నట్టు దళిత నాయకులు శుక్రవారం ప్రకటించారు. ద్రాక్షారామ మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కార్తిక వనసమారాధన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై భీమ్ దళిత సేవా సంఘం అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్ మాట్లాడుతూ 20న ఉదయం 11 గంటల నుంచి ద్రాక్షారామ మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహిస్తున్న వన సమారాధన కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా సంఘీయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల నుంచి మాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

16న అంగరలో..

కపిలేశ్వరపురం: అంగరలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 16న కార్తిక వనసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. తొలుత ఆలయంలో స్వామికి ఏకాదశి రుద్రాభిషేకం పూజలు చేయనున్నట్టు తెలిపారు.

పాఠశాల విద్యార్థులకు ఆధార్ అప్‌డేట్



వల్లూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థి ఆధార్‌ను అప్‌డేట్ చేస్తున్న దొరబాబు

కపిలేశ్వరపురం: వల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆధార్ అప్‌డేట్ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరంలో స్థానిక సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ దొరబాబు సాంకేతిక పరికరాలతో ఆధార్ వివరాలను నవీకరించారు. శిబిరాన్ని ఎంఈఓ కె.తాతారావు సందర్శించారు. విద్యార్థుల వివరాలు పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో నవీకరణ శిబిరాన్ని నిర్వహించినట్టు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎండీవీ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధులున్నా.. నిర్లక్ష్యమేనా..!

- శిథిలావస్థకు చేరిన చేదువాడ వంతెన
- పెచ్చులూడుతున్న శ్లాబ్
- ప్రయాణికుల ఆందోళన
- ఎన్నికల అనంతరం నిలిచిన రోడ్డు పనులు
- వంతెన పునర్నిర్మించాలంటూ స్థానికుల డిమాండ్



గొల్లపాలెం-కుయ్యేరు రహదారిలో చేదువాడ వద్ద కోరంగి కెనాల్‌పై ఇరుకుగా శిథిలావస్థలో ఉన్న వంతెన



బీటలు వారి పెచ్చులూడుతున్న వంతెన కింద భాగం

కాజులూరు: సుమారు 40 గ్రామాల ప్రజల రాకపోకలు సాగించే గొల్లపాలెం కుయ్యేరు రహదారిలో మంజేరు జంక్షన్ వద్ద కోరంగి కెనాల్‌పై ఉన్న చేదువాడ వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన కింద భాగం పగుళ్లు ఏర్పడి ప్రమాద అంచున ఉంది. ఇక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాక ఈ వంతెన ఇరుకుగా ఉండడంతో కొత్త వంతెన నిర్మించాలంటూ గత కొన్నేళ్లుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా అధికారుల వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టారు. నిధులు మంజూరు చేసింది. అయితే ఎన్నికల అనంతరం రోడ్డు పనులు నిలిచిపోవడంతో వంతెన పునర్నిర్మాణంపై ప్రయాణికుల ఆశలు ఆవిరయ్యాయి.

సుమారు 80 ఏళ్ల క్రితం అప్పటి జనాభా అవసరాలకు అనుగుణంగా నిర్మించిన ఈ వంతెన ఇరుకుగా మారింది. దీనిపై ఒక వాహనం వస్తుంటే మరో వాహనం వెళ్లేందుకు వీలు లేకుండా ఉంది. దీనికి తోడు వంతెనకు ఇరు వైపులా రోడ్డుకు అప్రోచ్ లేకపోవడంతో వాహనచోదకులు తరచూ ప్రమాదాల గురవుతున్నారు. వారానికి ఒక్కరైన ఇక్కడ ప్రమాదాకి గురవుతున్నారని దీనిపై పంచాయతీ అధికారులకు, ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు.

ఈ వంతెనే గతి

మండలంలోని గొల్లపాలెం, ఆర్యవటం, శలపాక, తణుకువాడ, దేగలపేట తదితర గ్రామాల ప్రజలు మండలకేంద్రమైన కాజులూరుకు, యానం, కోనసీమ ప్రాంతాలకు వెళ్లాలన్నా.. మండలంలోని కాజులూరు, శీల, పల్లిపాలెం, కోలంక, పెదలంక, కుయ్యేరు, దుగ్గుదూరు తదితర గ్రామాల ప్రజలు గొల్లపాలెం మీదుగా జిల్లా కేంద్రమైన కాకినాడకు వెళ్లాలన్నా ఈ వంతెన గతి. ఈ వంతెన కూలిపోతే 40 గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోతాయి.

నిధులు మంజూరు చేసినా..

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో గొల్లపాలెం నుంచి కుయ్యేరు వరకూ రోడ్డు అభివృద్ధికి ప్రభుత్వం రూ.37 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో 13 కిలోమీటర్ల మేర రోడ్డును డబుల్ రోడ్డుగా వెడల్పు చేశారు. ఈ చేదువాడ వంతెనతో పాటు పలు వంతెనలు, కల్వర్టులు పునర్నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. మంజూరు కావడంతో అధికారులు ఎన్నికల ముందు పలు కల్వర్టులు నిర్మించి రోడ్డును తవ్వి వెడల్పు చేశారు. ఎన్నికల అనంతరం రోడ్డు పనులు పూర్తిగా నిలిచిపోవడంతో ఈ చేదువాడ వంతెన పునర్నిర్మాణం కల కలగానే మిగిలిపోయింది. వంతెన కింది భాగంలో శ్లాబ్ మధ్యలో విరిగిపోయి పెచ్చులూడుతుండడంతో ఏక్షణాన కూలిపోతుందోనని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కొత్త వంతెన నిర్మించాలని చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇది ప్రమాదమే..



వంతెన కింది భాగంలో సగానికి విరిగిపోయి ఊసలు భయటకు వస్తున్నాయి. ఏ క్షణానైనా కూలిపోయే ప్రమాదం ఉంది. ఎప్పటికైనా ఇది ప్రమాదమే. త్వరితగతిన ఈ వంతెనను తొలగించి కొత్తది నిర్మించాలి.

– కురుపూడి నాగేశ్వరరావు, చేదువాడ

భయాందోళన



వంతెన ఇరుకుగా ఉండదానికి తోడు శిథిలావస్థకు చేరుకోవడంతో భయాందోళనలకు గురవుతున్నాం. గతంలో పలు మార్లు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తున్నామని నాయకులు ప్రకటించినా అమలుకు నోచుకోలేదు.

– పెంకే విశ్వేశ్వరరావు, కాజులూరు

104 సిబ్బందిని ఆదుకోవాలి



ఎంపీడీఓ పద్మజ్యోతికి వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

రామచంద్రపురం రూరల్: న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి తమను ఆదుకోవాలని కోరుతూ 104 సిబ్బంది ఎంపీడీఓ కడలి పద్మజ్యోతి, తహసీల్దార్ వి.మాధురిలకు 104 సిబ్బంది శుక్రవారం వినతి పత్రాలు అందజేశారు. అరబిందో యాజమాన్యం ఇవ్వాల్సిన 3 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని, 104 సర్వీసులను గతంలో మాదిరిగా పీహెచ్‌సీల ద్వారా నిర్వహించాలని, 2020లో జాయిన్ అయిన ఉద్యోగస్తులకు జీఓ నంబరు 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ ఇంక్రిమెంట్లు చెల్లించాలని, సీనియర్ డ్రై వర్స్‌ని వైద్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని, శ్లాబ్ సిస్టం అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్‌లలో యాజమాన్యం వాటాలు చెల్లించాలని కోరారు. వాహనాలకు ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్‌లు చేయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా 104 యూనియన్ అధ్యక్షుడు పలివెల చంద్రశేఖర్, డ్రైవర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రాయవరం: వి.సావరం గ్రామ పరిధిలోని ఆంజనేయస్వామి 17వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాయవరం-వెదురుపాక రహదారిలో ఉన్న ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ పూజలు ఉదయం ఆరు గంటల నుంచి ప్రారంభించారు. గ్రామానికి చెందిన పురోహితులు గూడపూడి ప్రభాకరశర్మ, సూర్యచరణ్ శర్మ, కార్తికేయశర్మ, త్రినాథ్‌శర్మల పర్యవేక్షణలో నిర్వహించగా వెలగల చినభామిరెడ్డి దంపతులు పీఠలపై కూర్చుని పూజా కార్యక్రమాలు చేశారు. ఆంజనేయస్వామి వారికి నాగవల్లీ దళాలు, సింధూరంతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమంలో నౌడు త్రిమూర్తులు, నౌడు రాంబాబు, నౌడు వెంకటనాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇరుకు వంతెనతో అవస్థలు



ద్రాక్షారామ-యానాం రహదారిలో బాలాంత్రం వద్ద ఇరుకుగా ఉన్న వంతెన

కె.గంగవరం: బాలాంత్రం గ్రామంలో ఇరుకువంతెనతో ప్రయాణికులు, స్థానికులు అవస్థలు పడుతున్నారు. ద్రాక్షారామ-యానాం రహదారిలో ఉన్న ఈ వంతెన బాలాంత్రం లాకుల వద్ద ఇరుకుగా ఉండడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత నెలలో ఈ వంతెన వద్ద కారు ఆటో ఢీకొని మహిళతో పాటు ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో పాటు తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

డ్రైన్లలో పూడిక తొలగింపు



డ్రైన్‌లో పూడికను తొలగిస్తున్న కార్మికులు

రామచంద్రపురం రూరల్: ఎంతో కాలం తరువాత ద్రాక్షారామ పంచాయతీలోని డ్రైన్లలో పేరుకుపోయిన పూడికను అడుగు వరకు తీయించే పనులు చేపట్టారు. ఈ పనులు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్నారు. పనులను చూసి వర్షాలు పడినప్పుడు ముంపు సమస్యను ఎదుర్కొంటున్న కూరగాయల మార్కెట్ వర్తకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ద్రాక్షారామ అన్నాయిపేట సరిహద్దుల్లో ఉన్న డ్రైన్లలో సిల్టు తొలగింపు పనులను సర్పంచులు ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, అన్నాయిపేట సర్పంచ్ పెమ్మిరెడ్డి దొరబాబులు దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ద్రాక్షారామ ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, వార్డు సభ్యుడు కాళ్లకురచ ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి పెట్టా సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం సహాయ ఉత్పత్తులు భేష్



స్టాల్స్‌ను ప్రారంభించి స్వయం సహాయ సభ్యులతో మాట్లాడుతున్న కమిషనర్ నాయుడు

రామచంద్రపురం: స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్పత్తి చేస్తున్న వివిధ రకాల వస్తులు బాగున్నాయని మున్సిపల్ కమిషనర్ వి.ఐ.నాయుడు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్‌ను కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన హ్యాండిక్రాఫ్ట్, గృహోపకరణాలు, స్వీట్స్, వస్త్రాలు, ఫ్యాన్సీ సామాన్లు వంటి వివిధ రకాల వస్తువులు ప్రదర్శించి విక్రయించారు. మున్సిపాలిటీ అధికారులు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కేదారిలంకలో 104 వైద్య సేవలు

కపిలేశ్వరపురం: కేదారిలంకలో శుక్రవారం 104 వైద్య సిబ్బంది 70 మందికి వైద్యసేవలనందించారు. వానపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.నిహారిక రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఏఎన్‌ఎం పల్లాలమ్మ ఆశ, వైద్య, ఆరోగ్య కార్యకర్తలు శిబిరంలో సేవలందజేశారు.

గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు శిక్షణ

రామచంద్రపురం రూరల్: రామచంద్రపురం, కె.గంగవరం మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులకు శుక్రవారం సూక్ష్మ పోషకాల ప్రయోజనాలు, వ్యవసాయంలోని మెళకువలు తదితర అంశాలపై వెంకటాయపాలెంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ రంగారావు, మండల వ్యవసాయ అధికారులు ఎస్.సత్యప్రసాద్, బి.రవి, జిల్లా రిసోర్సు సెంటర్ వ్యవసాయ అధికారి మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల నీటితొట్టె ప్రారంభం



పశువుల నీటి తొట్టెను ప్రారంభించిన దాత రామలక్ష్మణ్‌కుమార్

రాయవరం: లొల్ల గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్టెను శుక్రవారం ప్రారంభించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం సమీపంలో చెరువుగట్టున ఆనుకుని ఉన్న ప్రదేశంలో మేకా పద్దరాజు జ్ఞాపకార్థం కుమారుడు మేకా రామలక్ష్మణ్‌కుమార్ సహకారంతో పశువుల నీళ్ల తాగేందుకు అనువుగా నీటి తొట్టెను ఏర్పాటు చేశారు. నీటి తొట్టెను దాత స్వయంగా ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చాట్రాతి జానకిరాంబాబు, ఎంపీటీసీ వైట్ల సతీష్, స్థానిక నాయకులు సుంవవల్లి గంగరాజు, వెలంపాలెపు సోమశేఖర్, గంట సతీష్, మేక సుబ్బారావు, చాట్రాతి జానకిరామారావు, ముప్పాటి కృష్ణ, చంద్రాల గనిరాజు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



తహసీల్దార్ మృత్యుంజరావును కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

కె.గంగవరం: మండల కేంద్రమైన కె.గంగవరంలో శుక్రవారం మండల వీఆర్వోల సంఘం నూతన కార్యకర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా మాగాపు వీరభద్రం, ఉపాధ్యక్షుడిగా వానపల్లి వీవీ సత్యనారాయణ, గౌరవ ఉపాధ్యక్షుడిగా పామర్తి రామారావు, కారదర్శిగా కొమ్ము వెంకటేశ్వరరావు, కోశాధికారిగా దార్ల అమ్మాజీ, సలహాదారుడిగా జుత్తక రమేష్‌కుమార్‌లను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘంలోని సభ్యుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తహసీల్దార్ మృత్యుంజరావును కలసి సంఘం సభ్యుల వివరాలను అందించారు.

తుప్పలతో తిప్పలు



కోట రోడ్డులో ఏపుగా ఎదిగిన తుప్పలు

కె.గంగవరం: ఏటిగట్టుపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలతో ప్రయాణికులు తిప్పలు పడుతున్నారు. కోటిపల్లి నుంచి కోట వరకు ఏటిగట్టుపై తుప్పలు ఏపుగా ఎదిగి ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఈ రహదారిలో మలుపులు ఎక్కువగా ఉండడం, దీనికి తోడు తుప్పలు రోడ్డు మధ్య వరకు ఎదగడంతో ఎదురుగా వచ్చే వాహనాలను కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ఈ రహదారిలో పలువురు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలయ్యారు. పాలకొల్లుకు చెందిన వ్యక్తి మృతి చెందాడని చెబుతున్నారు. గత ఏడాది ఆర్‌అండ్‌బీ అధికారులు తుప్పలను తొలగించినా మళ్లీ ఎదిగిపోయాయని పూర్తి స్థాయిలో వీటిని తొలగించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

సజావుగా సాగునీటి సంఘాల ఎన్నికలు



కాలేరులో పోలింగ్ అధికారులకు సూచనలు చేస్తున్న తహసీల్దార్

కపిలేశ్వరపురం: మండలంలో సజావుగా సాగునీటి సంఘాల ఎన్నికలను నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్టు తహసీల్దార్ చిన్నారావు తెలిపారు. కాలేరులో శుక్రవారం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ అధికారులు, పోలింగ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన నియమ నిబంధనలపై అవగాహనతో మెలగాలన్నారు.

అగస్తేశ్వరస్వామికి రుద్రాభిషేకం



స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

కపిలేశ్వరపురం: వల్లూరు గ్రామంలోని పార్వతీ అగస్తేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి రుద్రాభిషేకం పూజలు చేశారు. శ్రీకంఠం మల్లేశ్వరశర్మ అర్చకత్వంలో స్వామికి విశేష పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజలు చేశారు. కార్తిక మాసం ప్రత్యేక పూజల్లో భాగంగా ఈ నెల 13 వరకూ రుద్రాభిషేకం పూజలు చేయనున్నారు. ఆఖరి రోజున అన్న సమారాధనతో పూజా కార్యక్రమాలు ముగియనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

రామచంద్రపురం మండల పంచాయతీ కార్యదర్శులు

గ్రామ పంచాయతీ	పంచాయతీ కార్యదర్శి	మొబైల్ నంబర్
చోడవరం	పి. త్రినాథ్	9866740498
హసన్‌బాద	డి.శ్రీనివాసరావు(ఇంచార్జి)	8790133599
తాళ్లపొలం	పీఈ సుందర్‌లాల్	9908027936
ఉండూరు	డి.శ్రీనివాసరావు	8790133599
ద్రాక్షారామ	పి.సత్యనారాయణ(ఇంచార్జి)	9959213643
వెల్ల	వీఎస్ సుబ్రహ్మణ్యం	9876543812
నెలపర్తిపాడు	పి.రాజు	9491270864
నరసాపురపుపేట	కేవీ శ్రీనివాస్	9493796949
జగన్నాయకులపాలెం	పి. రాజు(ఇంచార్జి)	9491270864
కందులపాలెం	ఎం. నారాయణరెడ్డి	9010557125
వేగాయమ్మపేట	బి. నారాయణాచార్యులు	9492968899
వెలంపాలెం	పి. సత్యనారాయణ	9959213643
వెంకటాయపాలెం	డి. అరుణకుమారి	9701214556
అన్నాయిపేట	ఎ. వెంకటేశ్	8885983334
ఆదివారపుపేట	కె. లక్ష్మణరావు	9494551915
బాపనయ్యచెరువు	జి. మహేష్	8985767615
భీమక్రోసుపాలెం	కె. ప్రసాద్ రెడ్డి	9014991933
ఉట్రుమిల్లి	జి.దుర్గాప్రసాద్	8096536325
తోటపేట	కేవీ రామకృష్ణ	9030806987
కాపవరం	కేవీ శ్రీనివాస్(ఇంచార్జి)	9493796949
మాలపాడు	కె.పెదచిన్నిబాబు	9493639217
ఓదూరు	ఎన్.త్రిచరన్	9553470700
తాడిపల్లి	పి.లక్ష్మీనారాయణ	9666821831
యనమదల	ఎం.భాస్కరరావు	9908280889
ఏరుపల్లి	ఐఎస్ దుర్గాప్రసాద్	9177932534

మున్సిపల్ అధికారులు

కమిషనర్	9849905809
మేనేజర్	9849908186
డీఈ	9849769340
ఏఈ	9849906527
ఆర్వో	9849743832
ఆర్ఐ	7702155588
టీపీవో	9849986208
ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్	9849986209
ప్రభుత్వ ఆసుపత్రి	
సూపరింటెండెంట్	9849639629
జేడీ పశు సంవర్ధక శాఖ	8985488562
హౌసింగ్ డీఈ	7093930423
హౌసింగ్ ఏఈ టౌన్	7093930491
రూరల్ సీఐ, టౌన్ ఇన్‌చార్జ్	9440796537
టౌన్ ఎస్సై	8332957926
లేబర్ ఆఫీసర్	9492555059
ఫైర్ ఆఫీసర్	9963727741
ఇన్‌చార్జ్ ఆర్టీవో	9154294653
పోస్టుమాస్టర్	08855231890
ఎక్సైజ్ సీఐ	9440902412
సబ్ రిజిస్ట్రారు	7093921407